# గంజాయి అమ్ముతున్న వ్యక్తి ని పట్టుకున్న : డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ అధికారులు



**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కాళ్ళ కల్ పారిశ్రామికవాడలో ద్విచక్ర వాహనం పై గంజాయి తరలిస్తున్న సర్కార్ పార్ధు అనే వ్యక్తిని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ టాస్క్ ఫోర్స్ మెదక్ జిల్లా బృందం ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని 205 గ్రాముల గంజాయితో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ గోపాల్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పారిశ్రామిక వాడలో తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని తనిఖీ చేయగా 205 గ్రాముల గంజాయి దొరికిందని తెలిపారు. అధిక ధరల కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. సీఐ గోపాల్ మాట్లాడతు ఎవరైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయాలు చేసిన సేవించిన రవాణా చేసే వ్యక్తుల వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు ఈ తనిఖీలలో ఎస్సై బాలయ్య, హెడ్ కానిస్టేబుల్లు చంద్రయ్య,ఎల్లయ్య,సిబ్బంది రాజు, నరేష్, రవి, హరీష్, నవీన్ పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు....



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా గురువారం నాడు మండల నాయకులు పురం మహేష్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్,ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు చంద్ర శేఖర్ ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు నర్సింలు, సత్యనారా యణ, కొత్తురి మహేష్, ఇతర నాయకు లు పెద్ద ఎత్తున ఈటెల నివాసానికి చేరుకుని జన్మదిన శుభాకాక్షలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:** సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ టూవీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్టీవో పోలీస్ అధికారులకు సూచించారు. అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో గుర్తించి బ్లాక్ స్పాట్ గా నమోదు చేయాలని తెలిపారు. ఉన్నటువంటి ట్రాఫిక్ పోలీసులు అక్కడక్కడ మూలమలుపులు బ్లాక్ స్పాట్ దగ్గర తప్పకుండా ఉండాలని ఆమె సూచించారు. ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసు ఆర్టీఏ అధికారులు లేని ఆమె తెలిపారు ఇలాంటి అప్పుడు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి అని ఆమె సూచించారు. రోజురోజుకు పెరుగుతున్నటువంటి ప్రమాదాలను అరికట్టేందుకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసి వాటిని నివారించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.

# రాజేంద్రుడి పుట్టిన రోజు నాగారం బిజేపీ నాయకుల శుభాకాంక్షలు



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బీజేపీ నాయకులు మాజీ చైర్మన్ చంద్రారెడ్డి,నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు కొండా జంగారెడ్డి, పోతాం శెట్టి వెంకటేశ్వర రావు, కర్రా వెంకటేశ్వరరావు,జూపల్లి నరేష్, రవీందర్ రెడ్డి,యువనాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి,మల్కాజిగిరి పర్లమెంట్ సభ్యులు ఇటల రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా శాలువాతో సత్కరించి, కెక్ కట్ చేపించి, శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పుట్టిన రోజులు మరిన్నీ జరుపుకోవాలని, మరిన్నీ అత్యున్నత పదవులు అలంకరించి,అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో వామన్ , చారి,నాగారం మున్సిపాలిటీ బీజేపీ నేతలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దా యెత్తున పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలను, సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి 98.75 లక్షలు స్వాధీనం చేసుకున్న సైబరాబాద్ SOT మేడ్చల్ పోలీసులు





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:**అంతర్–రాష్ట్ర నకిలీ పత్తి విత్తనాల రాకెట్ ను ఛేదించి 93.75 లక్షల విలువగల 3750 కిలోల BG-III పత్తి విత్తనాలతో పాటు 1 వాహనం & 01 మొబైల్ ఫోన్, మొత్తం విలువ రూ. 98.75 లక్షలుస్వాధీనం చేసుకున్న సైబరాబాద్ SOT మేడ్చల్ పోలీసులు.

కేసు వివరాలు

Cr.No. 260/2025 U/S 318(4) బి ఎన్ ఎస్ , సెక్షన్ 15(1) ఈ పి ఏ చట్టం, శామీర్‌పేట పిఎస్ యొక్క సీడ్స్ చట్టంలోని సెక్షన్ 19.

నిందితుల వివరాలు

1.సురిమిల్ల నరేష్ S/o గంగయ్య, వయస్సు 25, Occ. డ్రైవర్, R/o జాపలాపూర్ గ్రామం, జన్నారం మండలం, మంచిరియల్ జిల్లా., టి జి. వాహన యజమాని & డ్రైవర్

2. రమణ ఏ రామయ్య, R/o కుష్టగి, కర్ణాటక. పరారీలో ఉన్న

3. సరఫరాదారు

3. సొల్లు సురేష్, R/o మంచిర్యాల., TG. పరారీలో ఉన్న రిసీవర్

కేసు వివరాలు మంచిర్యాలకు చెందిన సొల్లు సురేష్ అనే వ్యక్తి, కర్ణాటకలోని కుష్టగిలో రమణ ఏ రామయ్య అనే వ్యక్తి నుంచి మంచిర్యాలకు నిషేధిత (బీజీ–III) పత్తి విత్తనాలను రవాణా చేసేందుకు అరెస్టయిన నరేష్ (డ్రైవర్)ని నియమించుకున్నాడు.

రవాణా చేసిందుకు 50,000 రూపాయలు అద్దె ఇస్తానని సొల్లు సురేష్ హామీ ఇచ్చాడు. నరేష్ డబ్బు ఆశతో, తన డీసీఎం ఐషర్ వాహనం Br No: TS-19-T-3447 తీసుకొని కర్నాటకలోని కుష్టగికి వెళ్లాడు.అక్కడ రామయ్య ఏ రమణ అనే వ్యక్తి ఖాళీ వాహనంతో గుర్తు తెలియని ప్రదేశానికి వెళ్లి 150 బస్తాల (3750 కేజీ) నిషేధిత పత్తి విత్తనాలు లోడ్ చేసిన వాహనాన్ని తిరిగి ఇచ్చాడు. సోల్లు సురేష్, సూరిమిల్ల నరేష్ (డ్రైవర్)తో కలిసి ఈ పత్తివిత్తనాలను మంచిర్యాల జిల్లాకు తరలించాలని ప్లాన్ చేశారు. 19.03.2025 సాయంత్రం మంచిర్యాలకు తరలిస్తుండగా శామీర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం 7 నుంచి తూముకుంట గ్రామానికి వెళ్లే రోడ్డులో వాహనంతో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకుని నిషేధిత పత్తి విత్తనాలు, మొబైల్ ఫోన్, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వాధీనం వాటి వివరాలు

# తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:**జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిన్నారం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రవీందర్.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చింద న్నారు.ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేకపాత్ర పోషించా రని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని,రాహుల్ గాంధీ నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు.ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు గౌడ్ ఎంపీ అశోక్ శ్రీనివాస్ రమేష్ యనగండ్ల నరేందర్ కొనింటి మహేష్ పట్నం శ్రీనివాస్ పుట్టి భాస్కర్ రమేష్ భవాని అశోక్ పంబల్ల గణేశ్ ప్రవీణ్ కృష్ణ రెడ్డి పల్నాటి భాస్కర్ కోటేష్ వెంకటేష్ వీరేందర్ మల్లేష్ బాలేష్ శ్రీరాములు బిక్షపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నాలుగు పరీక్ష కేంద్రాలు**

**చౌటకూర్ పరీక్ష కేంద్రంలో నంబర్లు వేస్తున్న ఉపాధ్యాయులు**



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మార్చి20:**మండలంలోని ఈనెల 21వ తేదీ ప్రారంభం కానున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి పుల్కల్ మండలంలో 361 మంది చౌటకూరు మండలంలో 375 మంది మొత్తం 736 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసేందుకు నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేశారు పుల్కల్ మండలంలో సింగూరు గురుకుల పాఠశాల ఆదర్శ పాఠశాల మండల కేంద్రం చౌటకూర్ శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలోఈ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు సింగూరు గురుకుల 194 మంది ఆదర్శ పాఠశాలలో 167 మంది చటకూర్ పాఠశాలలో 144 మంది శివంపేట్ లొ 231 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు

# చౌటకూర్ లో చలివేంద్రం ప్రారంభం

**చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గంగారం**



**చౌటకూర్// వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి :**మండల కేంద్రం చౌటకూర్ లో నాయి బ్రాహ్మణ సేవసంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు వేసవి కాలాన్నిదృష్టిలో ఉంచు కొని స్థానిక బస్టాండ్ వద్ద ప్రయాణికుల సౌకర్యం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల శాఖ అధ్యక్షుడు బోనాల గంగారం ప్రారంభించారు కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మంగలి చెన్నయ్య నాయకులు మహేష్ రమేష్ కాశీపతి పాండు సత్యనారాయణ నగేష్ మల్లేశం ఈశ్వర్ రాకేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# గంగోజిపేటలో ఐదు లక్షల తో సిసి రోడ్డు



**చోటకుర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మార్చ్ 20 :**సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ చౌటకూర్ మండలం గొంగోజుపేట గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరయ్యాయి ఈ మేరకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్ టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో ఐదు లక్షలు మంజూరు చేశారని ఆయన తెలిపారు నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్, గ్రామశాఖ అధ్యక్షుడు, బాలగౌడ్ కాంగ్రెస్ నాయకులు కలాలి ఈశ్వర్ గౌడ్ మల్లారెడ్డి, పంచాయితీ కార్యదర్శి మంజుల చక్రియాల గ్రామ అధ్యక్షుడు రాజశేఖర్ శ్రవణ్ కుమార్ మన్సూర్ రాజా గౌడ్ భాస్కర్ ప్రకాష్ రమేష్ ఇ మ్మయ్య, పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన దొంత గాని శాంతి కోటేష్ గౌడ్

**కప్రా , జవహర్ నగర్( వాస్తవ తెలంగాణ న్యూస్) మార్చి 20:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల ంలోని జవహర్ నగర్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ రేపు జరగ బోయే పదో తరగతి పరీక్షలు రాయ బోయే విద్యార్థిని విద్యార్థులకు మన స్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలుపుతూ ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే దిశగా సాగాలని, మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలి మీ విజయానికి నాంది పలకండి.



